క్లుప్తంగా

శ్రీవారి గోవులకు వైద్య పరీక్షలు


ఆవుకు చూడి పరీక్ష చేస్తున్న డాక్టర్ సురేష్

ద్వారకాతిరుమల: శ్రీవారి గోసంరక్షణశాలలోని ఆవులకు మండల పశువైద్యాధికారి అంగర సురేష్ ఆధ్వర్యంలో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. 35 ఆవులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేశారు. గర్భకోశ వ్యాధులున్న ఆవులను గుర్తించి, చికిత్స అందించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోసంరక్షణశాల సిబ్బంది ఉన్నారు.

పింఛన్ల పంపిణీ


పోలవరంలో పింఛన్ అందిస్తున్న బొరగం శ్రీనివాసులు

పోలవరం రూరల్: పోలవరం మండలంలో గురువారం ఉదయం నుంచి పింఛన్‌ల పంపిణీ చేశామని ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస బాబు తెలిపారు. పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పింఛన్‌ల పంపిణీ చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జల్లేపల్లి రాజా, పోతుల శ్రీను, రెల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గురునాథరావు నియామకం హర్షణీయం


జెట్టిని సన్మానించిన నాయకులు

జంగారెడ్డిగూడెం: మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావును నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద జెట్టి గురునాథరావును తన కార్యాలయంలో వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జెట్టిని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో జెట్టి గురునాథరావు సేవలు ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. జెట్టి నిబద్ధతను గుర్తించి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వారికి పదవి ఇవ్వటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కల ధర్మరాజు, ఓరుగంటి నాగేంద్ర కుమార్, చలమాల శ్రీనివాస్, తాడేపల్లి ఉమాదేవి, కొయ్యే లీలాధర్ రెడ్డి, వెంప లివింగ్‌స్టన్, కుర్రు రవి, వీరవెల్లి సోమేశ్వరరావు, తేదా మహేష్, కాటం ప్రసాద్, కాటం డేవిడ్, రామారావు, ఉమర్ మహమ్మద్, పిండి రాము, ఏలూరు ఫణికుమార్, కుమారి, కత్తి వసంతు, సతీష్, జమీరు, దున్న శివ, దిరిసిపోము సోమరాజు, కడిమి కిరణ్, మద్దిపాటి శ్రీను, గుత్తి రామకృష్ణ, గుబ్బల వెంకటేశ్వరరావు (అబ్బాస్), లక్కవరం నుండి పత్తి వీరస్వామి, గురునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తవ్వారు.. వదిలేశారు


డ్రెయినేజీ తవ్వి వదిలేసిన దృశ్యం

బుట్టాయగూడెం: స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రం ఎదురుగా ఉన్న గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ పక్కన డ్రెయినేజీ పూడికతీత పనుల కోసం 15 రోజుల క్రితం తవ్వారు. ఇక్కడి నుంచి దుర్గంధం వెదజల్లడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తవ్విన ప్రాంతంలో డ్రెయినేజీ దాటేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాలిపూడిలో అమ్మవార్లకు స్వాగతం


అమ్మవార్లకు స్వాగతం పలుకుతున్న భక్తులు

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో 45 రోజుల జాతర భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం గణాచార్లను వీధివీధినా ఇంటింటా భక్తులు ఆహ్వానించారు. కాళ్లకు జలాభిషేకం చేసి హారతులిచ్చి స్వాగతం పలికారు. జాలిపూడి జాతర ఉత్సవ కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ దాసరి నాగమల్లేశ్వరి, బుజ్జి, నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో మలేరియా కేసులు

- 153 సమస్యాత్మక గ్రామాల గుర్తింపు
- ఈ ఏడాది 42 మలేరియా కేసుల నమోదు
- కొనసాగుతున్న మలాథియన్ స్ప్రేయింగ్ పనులు
- జూలై 15 తర్వాత రెండో దశ పనులు


ముంజులూరులో స్ప్రేయింగ్ పనులు చేస్తున్న సిబ్బంది


మోతుగూడెంలో మలేరియా కేసు నమోదవడంతో వివరాలు సేకరిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: ఈ ఏడాది గిరిజన గ్రామాల్లో మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్నాయి. దీంతో మలేరియా నివారణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం పీహెచ్‌సీ, పోలవరం మండలం ఎల్ఎన్‌డిపేట పీహెచ్‌సీల పరిధిలో అత్యధికంగా కేసులు నమోదవుతున్నాయి. గతేడాది మొత్తం 93 మలేరియా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 42 మలేరియా కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మన్యం గిరిజన గ్రామాల్లో ఆందోళన నెలకొంది. మలేరియా కేసుల కట్టడికి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

మలాథియన్ స్ప్రేయింగ్ పనులు

గిరిజన మండలాలైన బుట్టాయగూడెం, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో తొలి విడత మలాథియన్ స్ప్రేయింగ్ పనులను మలేరియా శాఖ అధికారులు ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతంలోని 153 గ్రామాలను మలేరియా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. తొలి విడతలో బుట్టాయగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన ముంజులూరు, కన్నారప్పాడు, ఉప్పరిల్ల, తదితర గ్రామాల్లో మలేరియా స్ప్రేయింగ్ పనులు చేపట్టారు. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పోలవరం మండలం కుంకాల, వేలేరుపాడు మండలం కొయిదాల్లో మలాథియాన్ స్ప్రేయింగ్ పనులను ప్రారంభించారు. ఈ నెలాఖరు నాటికి 153 గ్రామాల్లో కూడా తొలి విడత స్ప్రేయింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నట్టు మలేరియా అధికారులు చెబుతున్నారు.

ప్రజలు సహకరించాలి



గత ఏడాది కంటే ఈ ఏడాదికి మలేరియా కేసులు ఎక్కువ నమోదైనట్టు గుర్తించాం. వాటి నివారణకు కచ్చితమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం గ్రామాల్లో మలాథియన్ స్ప్రేయింగ్ పనులు చేపట్టాం. ఈ పనులకు ప్రజలు సహకరించాలి. తప్పనిసరిగా వారి ఇళ్లల్లో స్ప్రేయింగ్ చేయించుకోవాలి.

– పీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి, కేఆర్‌పురం

42 కేసుల నమోదు



ఈ ఏడాది పులిరామన్నగూడెం, ఎల్ఎన్‌డీపేట పీహెచ్‌సీల పరిధిలో 42 మలేరియా కేసులు నమోదయ్యాయి. ఆయా గ్రామాల పరిధిలో మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– వి.పెద్దిరాజు, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్, బుట్టాయగూడెం

వేసవి శిక్షణ తరగతులు


వేసవి శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులు

కొయ్యలగూడెం: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని లైబ్రేరియన్ యు.రాముడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు లైబ్రరీలో సాంస్కృతిక అంశాలపై సాంప్రదాయ చారిత్రక పురాణ ఇతిహాసాలపై విద్యార్థులకు అవగాహన కల్పిసుతన్నట్టు వివరించారు. మేధా సంపత్తి, జ్ఞాపకశక్తి పెంపొందించుకునేందుకు చెస్, పజిల్స్, సూడో వంటివి నేర్పుతున్నామని తెలిపారు. దాతలు సైతం స్పందిస్తూ చిన్నారులకు పౌష్టికాహారం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

మాజీ హోం మంత్రి వనిత పరామర్శలు


అబ్రహాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి వనిత


బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి వనిత

ద్వారకాతిరుమల: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత గురువారం పరామర్శించారు. ఐఎస్ జగన్నాథపురంలో ఇటీవల టీడీపీ నాయకుల దాడితో గాయపడ్డ ఉప సర్పంచ్ అయినపర్తి కుటుంబరావును పరామర్శించారు. గుర్తు తెలియని వ్యక్తులు పొగాకు బేరన్, ట్రాక్టర్‌ను దగ్ధం చేయడంతో నష్టపోయిన పార్టీ నాయకుడు ముత్తింటి నాగేశ్వరరావును, గుండె శస్త్రచికిత్స చేయించుకున్న పసుపులేటి మోహన్‌రాజాను వనిత పరామర్శించారు. స్కూల్ బస్సు ఢీకొట్టడంతో కాలు విరిగి, తీవ్ర గాయాలు పాలైన రామానుజాపురానికి చెందిన గౌతు అన్నవరం, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముమ్మడి నాగేశ్వరరావు, శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన భార్య రమాదేవి, డయాలసిస్ పేషెంట్ కొక్కిరిపాటి ధనలక్ష్మి, కాళ్లు చచ్చుబడిపోయి ఇంటి వద్దే ఉంటున్న పార్టీ కార్యకర్త గుదె బ్రహ్మయ్యలను ఆమె పరామర్శించారు. తిరుమలంపాలెంలో ఇటీవల మృతి చెందిన సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్ తండ్రి అబ్రహాం సంతాప సభలో వనిత పాల్గొన్నారు. అదే గ్రామంలో మృతి చెందిన ఆశావర్కర్ జొన్నకూటి కృష్ణవేణి కుటుంబాన్ని పరామర్శించారు. అరకు-ఒరిస్సా బోర్డర్‌లోని జలపాతంలో గల్లంతై, మృతి చెందిన గుళ్లపాడుకు చెందిన బీటెక్ విద్యార్థి గొన్నూరి కిషోర్ కుటుంబాన్ని వనిత ఓదార్చారు. వనిత వెంట పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు బొండాడ వెంకన్నబాబు, సర్పంచ్‌లు పసుపులేటి ఏసుబాబు, దాకారపు బంగారమ్మ, భోగరాజు పెద్ద చిన్ని, భోగరాజు సాయికృష్ణ, షేక్ మస్తాన్ భాషా, మల్లెపూడి నాగమణి, పసుపులేటి సత్యనారాయణ, మటపర్తి పుల్లారావు, అగ్గియ్య, గుదె వెంకటరత్నం, ఆకుర్తి సత్యన్నారాయణ, గ్రంధిపాముల వెంకటేశ్వరరావు, మాండ్రు అబ్బులు, పెద్దిన దిలీప్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గొన్నూరి జాన్, గొన్నూరి శేషమ్మ, దాసరి ఏసురత్నం తదితరులున్నారు.

ఉద్యమాలతోనే హక్కులకు రక్షణ


జంగారెడ్డిగూడెం : నినాదాలు చేస్తున్న నాయకులు


చింతలపూడి : మేడే వేడుకలో పాల్గొన్న జడ్జి మధుబాబు


పోలవరం రూరల్ : వింజరంలో జెండా ఆవిష్కరణ

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

జంగారెడ్డిగూడెం: కార్మిక, కర్షక హక్కులు కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఎం జీవరత్నం అధ్యక్షతన మేడే వేడుక నిర్వహించారు. పార్టీ జెండాను రవి ఆవిష్కరించారు. మేడే వర్ధిల్లాలి.. కార్మిక, కర్షకుల ఐక్యత వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని, కార్మిక, కర్షక పోరాటాలు వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం కార్మికులు పాత పంచాయతీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలో కమిషనర్ కేవీ రమణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సీఐటీయూ నేత పి.సూర్యరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ ఈనెల 20న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఆటో యూనియన్ సెంటర్, బస్టాండ్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్, కోర్టు, అంగన్‌వాడీ సెంటర్ ప్రాంతాల్లో జెండా ఎగురవేశారు.

- ఇప్పా డివిజన్ కార్యాలయం వద్ద ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కేవీ రమణ జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగనాయకులు, డిపో సెక్రటరీ సీహెచ్ఎస్ నారాయణ, కమిటీ సభ్యులు మేడే వేడుక నిర్వహించారు.
- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు సెంటర్లు, సీపీఐ, ఏఐటీయూసీ అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. తొలుత పాత మున్సిపల్ కార్యాలయం నుంచి కార్మికులు తీన్మార్ డప్పులు వాయిద్యాలతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.
- పంగిడిగూడెంలో సీపీఐఎంఎల్ రెడ్‌స్టార్, టీయూసీఐ ఆధ్వర్యంలో మేడే వేడుక నిర్వహించారు.
- మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మారుతి గ్యారేజ్ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్ కిషోర్ కుమార్ హాజరై మాట్లాడారు. యాజమాన్యాలు కార్మిక సంక్షేమంపై దృష్టి పెట్టాలని, కార్మికులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వి మాట్లాడుతూ కార్మికులకు న్యాయ సహాయం కోసం మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

చట్టాలను వినియోగించుకోవాలి

చింతలపూడి : కార్మికులు కార్మిక వేతన చట్టాలను సక్రమంగా వినియోగించుకోవాలని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు పిలుపు నిచ్చారు. కోర్టు సమీపంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఇమ్మానియేలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పతాకావిష్కరణ చేశారు.

- సీపీఐ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి తొర్లపాటి బాబు జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.
- సీఐటీయూ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నత్త వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..

వేలేరుపాడు: సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కట్ట ముత్యాలరావు అధ్యక్షతన వెలేరుపాడులో మేడే వేడుక నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన సభలో జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడూ పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

- వేలేరుపాడు సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మునీర్ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధుపాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం: స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. కన్నాపురంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో జొన్నకూటి వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. కొయ్యలగూడెం సీపీఐ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ తాడిగడప ఆంజనేయరాజు పతాకావిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించారు.

టి.నరసాపురంలో..

టి నరసాపురం: మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. టి.నరసాపురంలో తాడిగడప జయరాజు, బందంచర్లలో వీరంకి వెంకట్రావులు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను బానిసలుగా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో కుక్కునూరులో ర్యాలీ నిర్వహించారు. పార్టీల జెండాలను ఎగరవేశారు. మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక సమస్యలను పరిష్కరించుకోవాలని నాయకులు సూచించారు.

ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో..

పోలవరం రూరల్: జిల్లెళ్లగూడెం, మనుగోపుల, రెడ్డినాగంపాలెం, ప్రగడపల్లి, గుంజవరం, రామన్నపాలెం, వింజరం, వెంకటరెడ్డిగూడెంలో జెండాలను ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా, సవలం రాంబాబులు ఎగురవేశారు. పోలవరం పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం జెండాను మండల కార్యదిర్శ కారం భాస్కర్ ఆవిష్కరించారు. ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, సీపీఎం నాయకులు బొరగం భూ చంద్రరావు, సముద్రాల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

బుట్టాయగూడెం: మూడుపి ఏజెన్సీ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బుట్టాయగూడెంలో సీఐటీయూ జెండాను వీఎస్ కృపామణి, పుష్పాలు ఎగురవేశారు. స్థానిక విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ నాయకురాలు మొడియం నాగమణి, సీపీఎం నాయకులు తెల్లం రామకృష్ణలు జెండాను ఎగుర వేశారు. రెడ్డిగణపవరం, చెంచుగూడెం గ్రామాల్లో సీపీఎం నేతలు పార్టీ జెండాను ఎరుగరవేశారు. కేఆర్‌పురం గిరిజన కార్పొరేషన్ వద్ద ఐఎఫ్‌టీయూ నేత కె.రాజేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఏఐకేఎంఎస్ నేత వి.సద్గురు తదితరులు మాట్లాడారు.

లింగపాలెం మండలంలో..

లింగపాలెం: మండలంలోని ములగలంపాడు, రంగాపురం సెంటర్, ఆదర్శ ముఠా వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఆదర్శ ముఠా వర్కర్స్ యూనియన్ కార్మికులు జెండాను ఎగురవేశారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

కామవరపుకోట: కొత్తూరు ముఠావర్కర్ సీనియర్ కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి టీపీఎస్ రాజు, కామవరపుకోట చొతన సెంటర్లో సీపీఐ సీనియర్ నాయకుడు అడపా సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. ఏఐటీయూసీ కార్యదర్శి కె.బుచ్చిబాబు అధ్యక్షతన సభ నిర్వహించారు.

'ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ'ను అమలుచేయాలి


ద్వారకాతిరుమల : పతాకావిష్కరణలో పాల్గొన్న నేతలు

ద్వారకాతిరుమల: స్థానిక యుటీఎఫ్ భవనం వద్ద ఆ శాఖ నాయకులు యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సీహెచ్ పోతేపల్లి గోద్రెజ్ ఫ్యాక్టరీ, గోపాలపురం కోకో కోలా ఫ్యాక్టరీ, మద్దుల గూడెం, పంగిడిగూడెం, ఎం.నాగులపల్లి, గొల్లగూడెం తదితర గ్రామాల్లో సీఐటీయూ జెండాను ఎగురవేశారు. యూటీఎఫ్ భవనం వద్ద వక్తలు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుంచి ఆరోగ్య సంరక్షణ పథకానికి ప్రతినెలా సొమ్ము చెల్లిస్తున్నప్పటికీ, సరైన వైద్యం అందడం లేదని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్త శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పీఆర్ అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బయ్యన్నగూడెం, కొయ్యలగూడెం, లక్కవరం పీడర్లపై ఉన్న అన్ని ఉప విద్యుత్ కేంద్రాలకు, వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్‌కు ఉదయం 8 నుంచి 10 గంటలకు వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. రాజుల కాలనీ, సుబ్బారెడ్డి కాలనీ, బైపాస్ రోడ్డు, కాలేజ్ రోడ్డు, శ్రీనివాసపురం రోడ్డు, జేపీ సెంటర్, సాలిపేట అశ్వారావుపేట రోడ్డు ప్రాంతాలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

దిప్పకాయలపాడు సబ్ స్టేషన్ పరిధిలో..

కొయ్యలగూడెం: దిప్పకాయలపాడు సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పీర్ అహ్మద్ తెలిపారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి

టి.నరసాపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని సామాజిక కార్యకర్త గుండె పాండురంగ డిమాండ్ చేశారు. బొర్రంపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహించి దాదాపు 8 నెలలు కావస్తోందని తెలిపారు. పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం


కొయ్యలగూడెంలో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: లక్ష్మీ గణపతి మేదరమహేంద్ర కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలు లయన్స్ క్లబ్ సౌజన్యంతో సుమారు 300 మందికి కంటి పరీక్షలు చేశ్ఞూరు. ఉచితంగా మందులు అందజేశారు. లయన్స్ క్లబ్ శ్రీనివాసరావు, ఆర్ నిరంజన్, అంకోలు వెంకటేశ్వరరావు, కోడే శోభనాద్రి, లక్ష్మీ గణపతి మహేంద్ర సంఘం సభ్యులు సహాయ సహకారాలు అందించారు.

4 నుంచి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు


దత్త వెంకటేశ్వరస్వామి విగ్రహం

పోలవరం రూరల్: గోదావరి నదీ తీరాన పోలవరం గ్రామంలో నిర్మించిన ఆలయంలో దత్త వెంకటేశ్వర స్వామి పంచాహ్నిక దివ్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈనెల 4 నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. తిరుమల తిరుపతి నుంచి తీసుకువచ్చిన 8 అడుగుల వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని పేర్కొన్నారు. నాలుగో తేదీ ఉదయం గోపూజ, జలాధివాసం కార్యక్రమంతో మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం, 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు హోమాలు, మండపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు వివరించారు. 8వ తేదీ ఉదయం వెంకటేశ్వరస్వామి మంత్ర ఉపాసకులు వేపకాయల వెంకన్నబాబు దంపతులు నిర్వహిస్తారని, అనంతరం అన్నసమారాధన ఉంటుందని తెలిపారు. భక్తులంతా పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు


శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ తరగతుల్లో నాలుగో రోజు గురువారం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి సీనియర్ రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి ఓం నినాదంతో యోగా క్లాసులు చెప్పడం, మన తెలుగు భాషా గొప్పతనాన్నీ వివరిస్తు ఉదాహరణగా అచ్చులమాల సంపూర్ణ రామాయణంపై శిక్షణ ఇచ్చారు. బీవీఎస్ లక్ష్మి విద్యార్థులతో నీతి కథలు చెప్పించారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ టీచర్ విద్యార్థులకు అనేక రీతుల్లో డ్రాయింగ్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు, ఎండీఏ అస్లాంపాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
పోలవరం డివిజన్
90102 23729
70754 60815
Office mail : tpgadvt@gmail.com